## అధ్యాయము 43

# సహోదరులు ఐగుప్తుకు తిరిగివచ్చుట

యాకోబు కుమారులు వారి రూకలు తమ సంచులలో ఉన్నదని గ్రహించక తమ కుటుంబముకు ఆహారముతో కనానుకు తిరిగి వచ్చిరి (అధ్యా. 42). షిమ్యోను ఐగుప్తీ చెరలో విడువబడ్డాడు, కానీ అతనిని విడిపించుటకు బెన్యామీనును పంపాలనే ఆలోచనను యాకోబు తిరస్కరించాడు. అయితే, కరువు కొనసాగించబడింది మరియు ధాన్యము చివరకి అయిపోయింది (అధ్యా. 43). పరిస్థితి విషమించింది తద్వారా యాకోబుకు వేరే మార్గం కనపడలేదు. ధాన్యమును కొనుటకు మరియు షిమ్యోనును విడిపించుటకు తన యితర కుమారులతో బెన్యామీనును ఐగుప్తుకు పంపెను.

## బెన్యామీనును ఐగుప్తు తీసుకువెళ్లుటకు అనుమతించమని యాకోబుతో యూదా విజ్ఞాపన (43:1-15)

**1ఆ దేశమందు కరవు భారముగా ఉండెను గనుక 2వారు ఐగుప్తు నుండి తెచ్చిన ధాన్యము తినివేసిన తరువాత వారి తండ్రి- మీరు మరల వెళ్లి మనకొరకు కొంచెము ఆహారము కొనుడని వారితో అనగా 3యూదా అతని చూచి- ఆ మనుష్యుడు మీ తమ్ముడు మీతో ఉంటేనే గాని మీరు నా ముఖము చూడకూడదని మాతో గట్టిగా చెప్పెను. 4కాబట్టి నీవు మా తమ్ముని మాతోకూడ పంపిన యెడల మేము వెళ్లి నీకొరకు ఆహారము కొందుము. 5నీవు వానిని పంపనొల్లనియెడల మేము వెళ్లము; ఆ మనుష్యుడు–మీ తమ్ముడు మీతో లేనియెడల మీరు నా ముఖము చూడకూడదని మాతో చెప్పెననెను. 6అందుకు ఇశ్రాయేలు-మీకు ఇంకొక సహోదరుడు కలడని మీరు ఆ మనుష్యునితో చెప్పి నాకు ఇంత శ్రమ కలుగజేయనేల అనగా 7వారు-ఆ మనుష్యుడు-మీ తండ్రి యింక సజీవుడై యున్నాడా? మీకు సహోదరుడు ఉన్నాడా అని మమ్మును గూర్చియు మా బంధువులను గూర్చియు ఖండితముగా**

**అడిగినప్పుడు మేము ఆ ప్రశ్నలకు తగినట్టు అతనికి వాస్తవము తెలియచెప్పితిమి-మీ సహోదరుని తీసికొని రండని అతడు చెప్పునని మాకెట్లు తెలియుననిరి. [8]యూదా తన తండ్రియైన ఇశ్రాయేలును చూచి-ఆ చిన్నవానిని నాతో కూడ పంపుము, మేము లేచి వెళ్లుదుము, అప్పుడు మేమే కాదు నీవును మా పిల్లలును చావక బ్రదుకుదుము; [9]నేను అతని గూర్చి పూటపడుదును, నీవు అతనిగూర్చి నన్ను అడుగవలెను; నేను అతని తిరిగి నీయొద్దకు తీసికొనివచ్చి నీయెదుట నిలువబెట్టనియెడల ఆ నింద నా మీదఎల్లప్పుడును ఉండును. [10]మాకు తడవు కాక పోయినయెడల ఈపాటికి రెండవమారు తిరిగి వచ్చి యుందుమని చెప్పగా [11]వారి తండ్రియైన ఇశ్రాయేలు వారితో-అట్లయిన మీరీలాగు చేయుడి; ఈ దేశమందు ప్రసిద్ధములైనవి, అనగా కొంచెము మస్తకి కొంచెము తేనె సుగంధ ద్రవ్యములు బోళము పిస్తాచకాయలు బాదము కాయలు మీ గోనెలలో వేసికొని ఆ మనుష్యునికి కానుకగా తీసికొని పోవుడి. [12]రెట్టింపు రూకలు మీరు తీసికొనుడి, మీ గోనెల మూతిలో ఉంచబడి తిరిగివచ్చిన రూకలు కూడ చేత పట్టుకొనిపోయి మరల ఇచ్చివేయుడి; ఒకవేళ అది పొరబాటై యుండును; [13]మీ తమ్ముని తీసికొని లేచి ఆ మనుష్యుని యొద్దకుతిరిగి వెళ్లుడి. [14]ఆ మనుష్యుడు మీ యితర సహోదరుని బెన్యామీనును మీ కప్పగించునట్లు సర్వశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించును గాక. నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడ నగుదునని వారితో చెప్పెను.**

**[15]ఆ మనుష్యులు ఆ కానుకను తీసికొని, చేతులలో రెట్టింపు రూకలను తమవెంట బెన్యామీనును తీసికొని లేచి ఐగుప్తునకువెళ్లి యోసేపు యెదుట నిలిచిరి.**

**వచనము 1.** యాకోబు మరియు అతని కుటుంబము గొప్ప అవసరతలో ఉన్నారు ఎందుకంటె **దేశమందు కరవు భారముగా ఉండెను** (41:31, 56, 57 చూడండి). "భారముగా" అను పదము כָּבֵד (*kabed*)ను, అనువదిస్తుంది అంటే అక్షరార్థంగా "భారీ" అని అర్థం. ఈ సందర్భంలో, ఇది కనాను కరువు ప్రభావమును వివరిస్తుంది మరియు అలంకార శబ్దార్థముగా ఉంది. ఒక భారీ, బాధించే భారం భూమిపై పడింది, మరియు అబ్రాహాము కాలంలో వచ్చిన భారమైన కరువును సూచించుటకు ఆదికాండము 12:10లో కూడ ఇదే పదము ఉపయోగించబడింది. మోషే కాలంలో ఐగుప్తులో వచ్చిన బాధాకరమైన వడగండ్లకు (నిర్గమకాండము 9:18, 24), అదేవిధంగా పచ్చని మొక్కలన్నిటినీ పురుగులు తినివేసినప్పుడు (నిర్గమకాండము 10:14) మిడతల తెగులు భూమిని నాశనం చేసిన విధమునకు *kabed అనేది వాడబడింది.*[1] *Kabed* అను పదమును ఉపయోగించడం ద్వారా కనానులో పరిస్థితి యెంత తీవ్రంగా ఉన్నదో సూచిస్తుంది.

**వచనము 2.** ధాన్యము కొనుటకు సోదరుల యొక్క మొదటి ప్రయాణం నుండి ఎంత కాలం గడిచిందో వాక్యములో విశదపరచలేదు. బదులుగా, కేవలం **వారు ఐగుప్తు నుండి తెచ్చిన ధాన్యము తినివేసిన తరువాత**, తిరుగు ప్రయాణంలో ఎక్కువ

సమకూర్చుకొందుమనే ఆలోచన నుండి యాకోబు తన మనుస్సును మార్చుకొనెను. గతంలో, మూడవ కుమారుని కోల్పోతాననే భయంతో బెన్యామీనును వారితో తీసుకువెళ్లుటకు ఒప్పుకొనకపోయెను (42:36, 38); కానీ ఈ సమయానికి సమస్త కుటుంబం నశించిపోయే పరిస్థితిలో ఉన్నది. అందుచేత, **మీరు మరల వెళ్లి మనకొరకు కొంచెము ఆహారము కొనుడని వారి తండ్రి వారికి చెప్పెను.**

**వచనములు 3-5.** గతంలో, బెన్యామీనును తమతో ఐగుప్తుకు తీసుకువెళ్లడం ఎంత ప్రాముఖ్యమో రూబేను యాకోబును ఒప్పించలేకపోయెను (42:37). చాలా కాలం క్రితం నుండే పితరుడు జ్యేష్ఠ కుమారునిపై నమ్మకమును కోల్పోయెను. రూబేను బిల్హాతో లైంగిక సంబంధం కలిగి యుండడం మాత్రమే కాదు గానీ (35:22), యోసేపును రక్షించలేకపోయెను (37:29-35) మరియు షిమ్యోను లేకుండా ఐగుప్తు నుండి తిరిగివచ్చెను (42:24, 36). సోదరుల యొక్క రెండవ యాత్రలో బెన్యామీనును రక్షించుటకు యాకోబు ఎవరిని నమ్మవలెను? కుటుంబంలో రెండవ కుమారుడైన షిమ్యోను నాయకత్వం తీసుకోవడానికి తరువాత శ్రేణిలో ఉన్నాడు; వాస్తవంగా, అతడు ఐగుప్తు చెరలో ఉన్నాడు గనుక అతని నమ్మకత్వానికి గల ప్రశ్న సంధర్భరహితమైనది. యాకోబు మూడవ కుమారుడైన లేవీ నాయకత్వానికి మంచి వాడు కాదు ఎందుకంటె షెకెముకు వ్యతిరకంగా చేసిన ప్రమాదకరమైన పనులలో షిమ్యోనుతో భాగస్వామి. అతడు కూడా తన తండ్రి అనుగ్రహము నుండి తప్పిపోయాడు (34:25-30).

అందుచేత, **యూదా**, తన తండ్రితో మంచి సంబంధం కలిగిన పెద్ద కుమారుడు, నాయకత్వపు విశాలమును నింపుటకు ముందుకు నడచెను (49:8-10 చూడండి). ఐగుప్తు పాలకుడు **మీ తమ్ముడు మీతో ఉంటేనే గాని మీరు నా ముఖము చూడకూడదని వారితో గట్టిగా చెప్పెనని** యాకోబుకు గుర్తు చేసెను (43:3). ఈ సందర్భంలో, "నా ముఖము చూడుము" అనేది కోర్టు భాష అంటే "యోసేపుతో ప్రేక్షకులను పొందండి" అని అర్థం."[2] బెన్యామీను లేకుండా, వారు తన యెదుట ప్రవేశించడానికి కూడా అనుమతించబడలేదు.

యూదా తన తండ్రితో గట్టిగా మాట్లాడెను: **నీవు మా తమ్ముని** [బెన్యామీనును] **మాతోకూడ పంపిన యెడల, మేము వెళ్లి నీకొరకు ఆహారము కొందుము. నీవు వానిని పంపనొల్లనియెడల, మేము వెళ్లము** (43:4, 5a). కడపటి తీర్పు అతనికి సొంతం కాదు; షిమ్యోనును చెరవేసిన ఐగుప్తీయుడి (యోసేపు) మాటలను తిరిగి చెప్పి, **మీ తమ్ముడు మీతో లేనియెడల మీరు నా ముఖము చూడకూడదని** వారితో చెప్పెను (43:5b).

**వచనము 6. ఇశ్రాయేలు** (యాకోబు) ఇప్పుడు తన కుమారుల వైపు చూచి **మీకు ఇంకొక సహోదరుడు కలడని మీరు ఆ మనుష్యునితో చెప్పి నాకు ఇంత శ్రమ కలుగజేయనేల?** అని వారిని అడిగెను. తమ ఆలోచనలేని పనుల ద్వారా తనకు శ్రమ కలిగించుట చేత తన కుమారులను నిందించడం ఇది మొదటి సారి కాదు

(34:30); కానీ, యోసేపును బానిసత్వంలోకి అమ్మివేసి మరియు వాడు చనిపోయినట్టుగా కనుపరచుట ద్వారా (37:25-35) అతనిని వారు ఎంత చెడ్డగా చూసారో అతనికి తెలియదు.

**వచనము 7.** సోదరులు ఈ సంఘటనకు స్పందిస్తూ తమ తండ్రికి వ్యతిరకంగా ఏకమయ్యారు. ఐగుప్తు పాలకుడు యొక్క ప్రశ్నలు ఏ విధంగా ఉంటాయో మరియు అతని మనస్సులో ఏముందో తెలుసుకోవడానికి వారికి మార్గమేమీ లేదని వారు చెప్పారు. **మీ తండ్రి యింక సజీవుడై యున్నాడా మీకు సహోదరుడు ఉన్నాడా అని మమ్మును గూర్చియు మా బంధువులను గూర్చియు ఖండితముగా అడిగెనని** జవాబిచ్చెను. వాస్తవంగా, 42:10-16 ప్రకారం, యోసేపు తన సోదరులను నేరుగా ప్రశ్నించలేదు. వారు వేగులవారని తాను చేసిన ఆరోపణలు తప్పని చెప్పి స్వచ్ఛందంగా వారు ఎక్కువ సమాచారం చెప్పారు. శక్తివంతుడైన ఐగుప్తు పాలకుని ఆరోపణల యెదుట వారు నిస్సహాయులుగా ఉన్నారు, మరియు వారిని విడుదల చేసుకోవడానికి ఒకే ఒక మార్గం తన కుటుంబం గురించి మరియు వారి గురించి వివరములను అందజేయుటయే అని వారు నమ్మారు. వారు తమ తండ్రితో **"మీ సహోదరుని తీసికొని రండని అతడు చెప్పునని మాకెట్లు తెలియుననిరి?"**

**వచనము 8.** ఈ సమయంలో, **యూదా** మరల ముందుకు వచ్చి, 43:3-5 యొక్క వివరణను కొనసాగించెను. బెన్యామీనును పంపుటలో ఆలస్యము చేయుటను గూర్చి **తన తండ్రిని** ఈ విధంగా హెచ్చరించెను, **ఆ చిన్నవానిని నాతో కూడ పంపుము, మేము లేచి వెల్లుదుము.** బెన్యామీనును "చిన్నవాడిగా" (נַעַר, *na'ar*[3]) యూదా చెప్పినందుకు కొంతమంది అనుమానించారు. ఈ సమయానికి బెన్యామీను చిన్నవాడు కాదు లేదా యువకుడు కూడా కాదు.[4] యోసేపు ముప్పై తొమ్మిది యేండ్ల వాడు[5]; బెన్యామీను తన సోదరుని కంటే చాలా సంవత్సరాలు చిన్నవాడైనప్పటికీ, అతడు ఖచ్చితంగా యుక్తవయస్సు గలవాడు. బహుశా యూదా తన తండ్రి యొక్క భావోద్వేగాలకు సానుభూతి పలకడానికి ఈ పదమును యూదా అనురాగంగా వాడుతున్నాడు. బెన్యామీను పరిపక్వ మనిషి అయినప్పటికీ, తన తండ్రి దృష్టిలో చిన్నవాడు మరియు ఎప్పుడు పిల్లవాడుగానే (*na'ar*) ఉంటాడు.

యాకోబు వాస్తవమును ఎదుర్కోవాలి, మరియు యూదా ప్రసంగం ప్రభావ వంతమైనది. ఇది ఇకపై మరొక కుమారుడ్ని (బెన్యామీనును) కోల్పోయే ప్రశ్న కాదు. ఈ మనుష్యులు విలువైన సమయమును వాదించడంలో వృధా చేసెను, కుటుంబమంత ఆకలిని ఎదుర్కుంటుంది. అందుచేత, అతను మరియు అతని సోదరులు వెంటనే బయలుదేరి ఐగుప్తుకు వెళ్లాలని, తద్వారా వారు **చావక బ్రదుకుదురని** యూదా బలమైన మాటలను చెప్పెను. యాకోబు తన కుమారులను ధాన్యము కొనుటకు మొదటగా ఐగుప్తుకు పంపినప్పుడు ఉపయోగించబడిన మాటలే ఇవి (42:2).

మూడు తరాలు కలిగియున్న కుటుంబమంతటి పై యూదాకు ఆలోచన

ఉన్నది: (1) **నీవు** అనేది యాకోబును (సూత్రప్రాయంగా తన మిగిలిన భార్యలను) సూచిస్తుంది; (2) **మనము** యాకోబు కుమారులను (సూత్రప్రాయంగా అతని కోడళ్లు కూడా) సూచిస్తుంది; (3) **మన చిన్నవారు** యాకోబు యొక్క మనుమళ్లను సూచిస్తుంది (45:19; 46:8-26; 47:12).

**వచనము 9.** స్పష్టంగా, వృధాప్యంలో తన తండ్రి అభ్యసించిన తీర్పు కంటే యూదా మంచి తీర్పును అభ్యసించాడు. బెన్యామీనుకు సంబంధించి యాకోబు మనస్సును ఆధారం చేసికొనక భావోద్వేగాల చేత నియంత్రించబడ్డాడు. ఐగుప్తుకు వెళ్లుటకంటే వేరే మార్గం లేదని యూదాకు తెలుసు; అయితే తన విన్నపము ఎంత ప్రాముఖ్యమైనదో తెలియపరచడానికి తన తండ్రికి ఒకే ప్రమాణము చేసెను: **నేను అతని గూర్చి పూటపడుదును, నీవు అతనిగూర్చి నన్ను అడుగవలెను.** "పూటపడుదునుకు", బదులుగా "అభయము" (NIV; NLT) లేదా బెన్యామీనును రక్షించుటకు "ఒక ప్రతిజ్ఞగా" (ESV) వేరే వెర్షన్లు చెప్తున్నాయి.[6] ఇక్కడ "పూటపడడం" అనేది ఎలా ఉన్నదో యూదా వివరించలేకపోయెను. **ఒకవేళ** బెన్యామీనును తిరిగి తీసుకొనివచ్చి తన తండ్రి **యెదుట నిలువబెట్టనియెడల** అతని జీవితాన్ని అతడు ప్రమాదంలో ఉంచాడు అని కొంతమంది ఆలోచన. ఈ అనువాదము బెన్యామీనును ఐగుప్తు నుండి తిరిగి తీసుకురానియెడల నా యిద్దరు కుమారులను యాకోబు చంపవచ్చునని గతంలో రూబేను చేసిన వాగ్దానమునకు మద్దతు పలుకుతుంది (42:37). అయితే, వచనము 9 యొక్క తరువాత భాగం ఈ దృశ్యమునకు వ్యతిరేకంగా వాదిస్తుంది. అక్కడ యూదా **ఆ నింద నా మీద ఎల్లప్పుడు ఉండునని** చెప్పెను (44:32 చూడండి). ఒకవేళ అతడు విఫలమైతే జీవితాంతం అవమానమును అనుభావిస్తానని సూచిస్తుంది.

**వచనము 10.** బెన్యామీను భద్రతకు హామీ పలికిన తరువాత, ఒక నిర్ణయం తీసుకోవడంలో **మాకు తడవు కాకపోయినయెడల, ఈపాటికి** ఐగుప్తుకు రెండుమార్లు యాత్రలు చేసి వారి కుటుంబాల కొరకు సమృద్ధిగా ధాన్యం ఉండేదని యూదా యాకోబుకు జ్ఞాపకం చేసెను.

**వచనము 11.** యూదా మొర చివరకు తన **తండ్రిని** ఒప్పించి బెన్యామీనుతో సోదరులు ఐగుప్తుకు వెళ్లే విధంగా చేసింది; అయితే, ఖాళీ చేతులతో వెళ్లవద్దని ఆయన వారికి చెప్పెను. అయితే, వారు ఆచారాలను పాటించి (1 సమూయేలు 16:20; 17:18; 2 రాజులు 5:15 చూడండి) శక్తివంతుడైన ఐగుప్తు పాలకుని కొరకు వారి **గోనెలలో కానుకలను** (מִנְחָה, *minchah*) నింపుకోవాలి. ఏశావు నాలుగువందలమంది సాయుధ పురుషులు తన గుంపును సమీపిస్తున్నప్పుడు ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో యాకోబు ఈ విధానాన్ని విజయవంతంగా ఉపయోగించాడు. అతనకి అనేక జంతువులను కానుకగా పంపి అతని యెదుట సాగిలపాడుట ద్వారా తన సోదరుడు తన కంటే ఉన్నతమైనవాడుగా గ్రహించాడు (32:3—33:17). వాస్తవానికి, ప్రస్తుత పరిస్థితులు కరువు కారణంగా విభిన్నంగా ఉన్నాయి. కనానులో గొప్ప సమృద్ధియైన ఉత్పత్తులకు బదులుగా,

ధాన్యం వంటి సరుకులకు కొరత ఉంది. అయినప్పటికి, ఐగుప్తు పాలకునికి తన కుమారులు కానుకగా ఇచ్చుటకు యాకోబు వద్ద **దేశమందు ప్రసిద్ధములైనవి కొన్ని** ఉన్నవి. అవి జిగురు సరుకులు, అనగా **మస్తకి, సుగంధ ద్రవ్యములు,** మరియు **బోళము** ఇవి ఇష్మాయేలీయులైన వర్తకులు ఐగుప్తుకు యోసేపుతో కూడా తీసుకువెళ్లిన కొన్ని సరుకులు (37:25). యాకోబు కానుక **తేనె, పిస్తాచకాయలు** మరియు **బాదము కాయలను** కూడ కలిగియున్నది. కనానులో దాదాపు రెండు సంవత్సరాలు కరువు ఉన్నప్పటికీ సోదరులు తమ యాత్రలో తమతో పాటు తీసుకువెళ్లుటకు కొన్ని సరుకులు ఉన్నవని అందుబాటులో ఉన్న ఈ సరుకులు సూచిస్తాయి.

**వచనము 12.** అదనంగా, ఐగుప్తులో ధాన్యము కొనుటకు వారి మొదటి యాత్రలో వారు తీసుకువెళ్లిన దానికంటే **రెట్టింపు రూకలు తీసుకొనమని** యాకోబు తన కుమారులను హెచ్చరించెను. మొదటిగా, సోదరులు (తమ) **గోనెల మూతిలో** కనుగొనబడిన **రూకలు** పొరబాటు వలన జరిగిన విషయం ఐగుప్తు పాలకునికి తెలియాలి అనుకున్నారు; వారు తిరిగి ఇచ్చివేయాలనుకున్న ఆశ వారిని నిర్దోషులుగా పరిగణించింది. యాకోబు యొక్క ప్రాథమిక జీవితంలో, తనది కాదన్న దానిని తీసుకొనుటలో అతడు నేర్పరి, ప్రాముఖ్యంగా, తన సోదరుని యొక్క జేష్టత్వం మరియు మరణ పడక దీవెనలు (25:27-34; 27:1-41). అటువంటి కార్యాలు చేదైన ఫలాలను ఇస్తాయని బాధకరమైన పాఠమును నేర్చుకున్నాడు; ఆయన ఫలాలు నాశనం కలిగించేవి మరియు విధ్వంసకమైనవి మరియు ప్రాణహాని కలిగించేవి. అందుచేత, వృద్ధుడు తన కుమారులకు తెలియకుండా వారి గోనెలలో రూకలు వచ్చిన విషయం ఐగుప్తు పాలకునికి స్పష్టమవ్వాలి అనుకున్నాడు, మరియు ఒక నిజాయితీపరునిగా, వాటిని తిరిగి ఇచ్చివేయాలనుకున్నాడు. తిరిగి ఇచ్చిన తరువాత, "రెట్టింపుల" రూకలలో మరో భాగం మరెక్కువ ధాన్యము కొనుగోలుకు ఉపయోగపడుతుంది.

**వచనము 13.** తమ **తమ్ముడ్ని** తమతో ఐగిప్తుకు తీసుకువెళ్లమని చెప్పక మునుపే, యాకోబు తన కుమారులను రూకలు తిరిగి తీసుకువెళ్లమని చెప్పెను. ఆయన యొక్క ప్రాముఖ్యత ఎక్కడ ఉన్నదో మరియు సంవత్సరముల తరబడి ఆయన ఎలా మారాడో ఇది తెలియజేస్తుంది. రూకలు తిరిగి ఇచ్చుటలో అతనికి బాధేమి లేదు కానీ, తన కుమారుడైన బెన్యామీనును వదలడం వేరే విషయం. తను ప్రియురాలైన రాహేలు చివరి కుమారుడైన బెన్యామీనును కోల్పోవడం అతనికి హృదయ వేదన; మరియు కరువు భారముగా ఉండి కుటుంబమంతటి బ్రతుకును అపాయములో పడవేసింది కాబట్టి చివరకు తన సోదరులతో కూడ బెన్యామీనును ఐగిప్తుకు తీసుకువెళ్లుటకు అనుమతించెను.

**వచనము 14.** ఐగుప్తులో ధాన్యము కొనుటకు యాకోబు మొదటిగా తన పది మంది కుమారులను పంపినప్పుడు, అతడు వారి కొరకు ప్రార్థన చేసాడో లేదో వాక్యములో చెప్పబడలేదు; అయితే, ఈ సమయంలో అతడు మహా దుఃఖము

పొంది నిస్సహాయునిగా ఉండడం మనం చూస్తాం. అతడు అనేక ప్రశ్నలపై ధ్యాస పెట్టి యుండవచ్చును: బెన్యామీనును అతడు మరలా చూస్తాడా? షిమ్యోను చెరలో నుండి విడిపించబడతాడా? శక్తివంతుడైన మరియు భయంకరంగా కనిపించే ఐగుప్తు పాలకుడు యొద్ద సహాయం పొందడానికి వెళ్తున్న ఈ ప్రమాదకరమైన ప్రయాణమును తన కుమారులు ఎవరైనా అధిగమిస్తారా? ఈ క్లిష్ట సమయంలో, అబ్రాహాముకు (17:1), ఇస్సాకుకు (28:3) మరియు తనకు (35:11) కనిపించి క్లిష్ట పరిస్థితుల్లో ఆదరణ మరియు బ్రతుకుటకు నిరీక్షణ కలిగించే **సర్వశక్తుడైన దేవుడ్ని** (אֵל שַׁדַּי, *'El Shadday*), యాకోబు స్పష్టంగా జ్ఞాపకం చేసుకొనెను. ఈ ఆలోచనలను మనస్సులో ఉంచుకొని, సర్వశక్తుడైన దేవునికి ఈ విధంగా ప్రార్థిస్తూ తన కుమారులను దీవించెను: **ఆ మనుష్యుడు మీ యితర సహోదరుని బెన్యామీనును మీకప్పగించునట్లు సర్వశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించును గాక. నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడ నగుదునని వారితో చెప్పెను.** యాకోబు శ్రేష్ఠమైనదాని కొరకు ఎదురు చూచెను, కానీ విజయవంతుడౌతాడనే నమ్మకం అతనికి లేకపోయెను; అందుచేత, ఊహించినది జరుగునని అంగీకరించుటకు సిద్ధపడెను. సారాంశంగా, అతడు, "నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడనగుదునని చెప్పెను."[7] దేవుని చిత్తమును అంగీకరించడం తప్ప అతనికి వేరే మార్గం లేకపోయెను.

**వచనము 15.** యాకోబు దీవెన ప్రార్థన ముగించిన తరువాత, అతని కుమారులు (అతని) **కానుకను** అదే విధంగా తమ తండ్రి **తమ చేతుల్లో** ఉంచిన **రూకలను** తీసుకొనెను. అప్పుడు, వారితో **బెన్యామీనును తీసుకొని లేచి ఐగుప్తునకువెళ్లి యోసేపు యెదుట నిలిచిరి.**

## యోసేపు సేవకునితో సహోదరుల యొక్క విజ్ఞప్తి (43:16-25)

**16యోసేపు వారితో నున్న బెన్యామీనును చూచి తన గృహనిర్వాహకునితో-ఈ మనుష్యులను ఇంటికి తీసుకొనిపోయి ఒక పేటను కోసి వంట సిద్ధము చేయించుము; మధ్యాహ్నమందు ఈ మనుష్యులు నాతో భోజనము చేయుదురని చెప్పెను. 17యోసేపు చెప్పినట్లు అతడు చేసి ఆ మనుష్యులను యోసేపు ఇంటికి తీసికొనిపోయెను. 18ఆ మనుష్యులు యోసేపు ఇంటికి రప్పింపబడినందున వారు భయపడి-మొదట మన గోనెలలో తిరిగి పెట్టబడిన రూకల నిమిత్తము అతడు మన మీదికి అకస్మాత్తుగా వచ్చి మీదపడి మనలను దాసులుగా చెరపట్టి మన గాడిదలను తీసికొనుటకు లోపలికి తెప్పించెననుకొనిరి.**

**19వారు యోసేపు గృహనిర్వాహకునియొద్దకు వచ్చి యింటి ద్వారమున అతనితో మాటలాడి 20అయ్యా ఒక మనవి; మొదట మేము ఆహారము కొనుటకే వచ్చితిమి. 21అయితే మేము దిగినచోటికి వచ్చి మా గోనెలను విప్పినప్పుడు, ఇదిగో మా మా రూకల తూనికెకు సరిగా ఎవరి రూకలు వారి గోనెమూతిలో నుండెను. అవి**

**చేతపట్టుకొని వచ్చితిమి. [22]ఆహారముకొనుటకు మరి రూకలను తీసికొని వచ్చితిమి; మా రూకలను మా గోనెలలో నెవరు వేసిరో మాకు తెలియదని చెప్పిరి. [23]అందుకతడు-మీకు క్షేమమగును గాక భయపడకుడి; మీ పితరుల దేవుడైన మీ దేవుడు మీకు మీ గోనెలలో ధనమిచ్చెను. మీ రూకలు నాకు ముట్టినవని చెప్పి షిమ్యోనును వారియొద్దకు తీసికొని వచ్చెను. [24-25]ఆ మనుష్యుడు వారిని యోసేపు ఇంటికి తీసికొని వచ్చి వారికి నీళ్లియ్యగా వారు కాళ్లు కడుగుకొనిరి. మరియు అతడు వారి గాడిదలకు మేత వేయించెను. అక్కడ తాము భోజనము చేయవలెనని వినిరి గనుక మధ్యాహ్నమందు యోసేపు వచ్చు వేళకు తమ కానుకను సిద్ధముచేసిరి.**

**వచనము 16.** సోదరులు ఐగుప్తులో ప్రవేశించినప్పుడు, తమ తండ్రి చెప్పిన విధంగా చేసిరి. మొదట, ఆయనతో ప్రేక్షకులు ఉంటారని నిరీక్షించి వారు యోసేపు యింటికి వెళ్లిరి. ఖచ్చితంగా వారితో బెన్యామీను కూడా ఉంటాడని గ్రహించి **యోసేపు** వారి కోసం వేచియుండి ఎదురు చూస్తున్నాడు అని కొంతమంది అనువదిస్తుంటారు. అయితే, సోదరులు ఐగుప్తును విడిచి కనానుకు తిరిగి వెళ్లినప్పటినుండి చాలా నెలలు గడిచాయి. ఐగుప్తుకు రాజ్య ఉన్నతాధికారిగా, తన సోదరుల రాకకై తన కిటికీ వద్ద కూర్చుని వేచిచూచేకంటే యోసేపుకు చేయాల్సింది చాలా ఉంది. మరింతగా, వారి కొరకు ఎదురు చూచి వారు సమీపించడం చూసిన వెంటనే అతనికి తెలియజేయుమని తన సేవకులలో ఒకరికి ఆజ్ఞాపించెను. తన సోదరులు వచ్చారని విన్నప్పుడు, ఖచ్చితంగా వారు చూడక మునుపే అతడు వారిని **చూసెను.**

సోదరులు వచ్చిన తరువాత యోసేపు చేసిన ప్రతిదీ తన తమ్ముడైన బెన్యామీను **వారితో ఉన్నాడన్న** గ్రహింపుపై ఆధారపడి ఉంది. **యోసేపు తన గృహనిర్వాహకునితో: ఆ మనుష్యులను ఇంటికి తీసుకొని పొమ్మని** హెచ్చరించెను. అప్పుడు సేవకుడు వెళ్లి **వేటను కోసి మధ్యాహ్నమందు ఈ మనుష్యులు** (అతనితో) **భోజనము చేయుటకు** సమస్తమును **సిద్ధపరచవలెను** (18:7, 8; లూకా 15:23 చూడండి).

**వచనము 17.** సంపన్నుడు మరియు శక్తివంతుడైన యజమాని కనాను నుండి పరదేశులుగా వచ్చిన ఒక సమూహమును భోజనమునకు (43:32), ఎందుకు ఆశతో ఆహ్వానిస్తున్నాడో బహుశా సేవకునికి అర్థం కాలేదు, అతడు తన యజమాని మాటను అనుసరించి, **ఆ మనుష్యులను యోసేపు ఇంటికి** లేదా "అంతఃపురానికి" (NLT) **తీసుకొనిపోయెను.**

**వచనము 18. యోసేపు ఇంటికి రప్పింపబడినందున** సోదరులు ఆశ్చర్యపడిరి. ఐగుప్తీ పాలకుడు తమను పట్టుకొనుటకు వల వెయ్యడానికి చూస్తున్నాడని అనుమానించిరి. ఐగుప్తుకు వారి మొదట యాత్రలో వారి **గోనెలలో తిరిగి పెట్టబడిన రూకల నిమిత్తము** వారిని శిక్షించుటకు ఇది ఒక మార్గమని వారనుకున్నారు. రూకలను దొంగిలించుట వలన శిక్షిస్తాడని వారు సాధారణంగా భయపడ్డారు. తరువాత, వారికి వ్యతిరకముగా దీనిని ఉపయోగించి అకస్మాత్తుగా ఆ మనుష్యులు

వారి **మీద పడి**, వారిని **దాసులుగా** చెరపట్టి వారి **గాడిదలను** తీసుకుంటారని ఆందోళన చెందారు. వారు యోసేపును వాణిజ్యకారులైన ప్రయాణికులకు అమ్మివేసినప్పుడు యోసేపు ఏ నిస్సహాయ స్థితిలో ఉన్నాడో (37:25-28; 42:21)-ఈ శక్తివంతమైన పాలకునికి మరియు అతని మనుష్యులకు విరుద్ధంగా సోదరులు కూడా నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

**వచనము 19.** వారు **యోసేపు గృహనిర్వాహకునియొద్దకు వచ్చినప్పుడు,** సోదరులు **యింటి ద్వారమున అతనితో మాటలాడిరి. "ద్వారాము"నకు హెబ్రీ పదము** (פֶּתַח, *pethach*) "తెరచుట" లేదా "తలుపు మార్గము" అని కూడా అనువదించవచ్చు.[8] సోదరులు యోసేపు యింటి ద్వారాము ముందు ప్రాంగణంలో ఉన్నారని వాక్యము తెలుపుతుంది (43:24 చూడండి).

**వచనము 20.** వారిని పట్టుకుంటారని మరియు తమను తాము రక్షించుకునే అవకాశం లేకుండా దోషిగా పరిగణించబడ్డారని భయపడి పాలకుని యింటిలో ప్రవేశింపక మునుపే వారి విషయమును తేటపరచాలని సోదరులు అనుకున్నారు. సేవకునితో వారందరు ఒకే స్వరంతో మాట్లాడి, వారు ఐగుప్తు రావడానికి గల ఒకేఒక్క కారణం **మొదట మేము ఆహారము కొనుటకే వచ్చితిమని** చెప్పిరి.

**వచనము 21.** వారు కనానుకు తిరుగు ప్రయాణంలో, వారు **దిగినచోట** [వారి] **గోనెలను విప్పినప్పుడు**, ఆశ్చర్యంగా **ఎవరి రూకలు వారి గోనెమూతిలో నుండెనని** అప్పుడు ఒత్తి చెప్పెను. ఇక్కడ వారి వివరణ రెండు సంఘటనలను 42:27, 28 (ఒక సోదరుని చేత రూకలు కనుగొనబడెను) మరియు 42:35 (వారందరి గోనెలలో రూకలు కనుగొనబడుట) ఒకే కథనంలో సూచిస్తుంది. ఇది సేవకుని మోసపుచ్చుటకు చేయబడలేదు, కానీ అతి ప్రాముఖ్యమైన సంఘటనలోకి త్వరగా పోవుటకు చేయబడింది: **తూనికెకు సరిగా** రూకలను తెచ్చుట ద్వారా సోదరుల నిజాయితీని కనుపరచెను.

**వచనము 22.** అదనంగా **ఆహారము కొనుటకు** రూకలను తీసుకొని ఐగుప్తుకు తిరిగి వచ్చితిమని మరియు వారి ధాన్యపు **గోనెలలో రూకలు** ఎవరు పెట్టారో తెలియదని వారి యొక్క విన్నపమును కొనసాగించెను. వారిని ప్రశ్నించకపోయినప్పటికినీ మరియు వారిపై వ్యతిరేకంగా ఆరోపణలు వేయనప్పటికినీ సోదరులు ఈ విషయాలన్నిటిని తామంతట తామే చెప్పుటకు పూనుకొనిరి. వారి మొదటి యాత్రలో ఐగుప్తు పాలకుడు వారిని చూచిన విధమును ఆధారము చేసికొని, అతడు వారిని దొంగలుగా చూస్తాడేమో అనుకున్నారు.

**వచనము 23.** సోదరులు ఆశించినదానికి వ్యతిరేకంగా, యోసేపు గృహనిర్వాహకుని యొక్క స్పందన వారిని ఆదరించే విధంగా ఉంది. దేవుని దయ వల్ల రూకలు తిరిగి ఇవ్వబడినవి చెప్తూ వారి బాధను ఆందోళనను వ్యక్తపరచెను. అందుచేత, **మీకు క్షేమమగును గాక,**[9] **భయపడకుడి; మీ పితరుల దేవుడైన మీ దేవుడు మీకు మీ గోనెలలో ధనమిచ్చెను** అని చెప్పెను. అప్పుడు సేవకుడు, **మీ రూకలు నాకు ముట్టినవని** చెప్పెను. వాస్తవానికి, రూకలు తిరిగి ఇచ్చుటలో దేవుని

కృపకు ఒక పాత్రగా అతడు పనిచేసేను. ఇవన్నీ కూడ సోదరులకు అనుమానం కలిగించి ఉంటాయి, మరియు **షిమ్యోనును వారియొద్దకు తీసికొని వచ్చినప్పుడు** వారు ఆశ్చర్యపడి నిశ్చింతగా ఉండవలసిందే. ఖచ్చితంగా, వారు తక్షణ ప్రమాదంలో లేరని ఇది తెలియజేస్తుంది.

**వచనములు 24, 25.** సేవకుడు సోదరులను **యోసేపు ఇంటికి తీసుకొని వచ్చి వారికి నీళ్లియ్యగా, వారు కాళ్లు కడుగుకొనిరి. అతడు వారి గాడిదలకు మేత వేయించినప్పుడు** అతని దయాళత్వం కొనసాగెను. ఇవి ఆతిథ్యమునకు సాంప్రదాయమైనటువంటి కార్యాలు అయినప్పటికీ (18:4; 19:2; 24:32; న్యాయాధిపతులు 20:21 చూడండి), ఈ మనుష్యులు వారితో అంత మంచిగా వ్యవహరిస్తారని అనుకోలేదు. విశ్రాంతి పొందిన తరువాత, ఐగుప్తు పాలకుడు **మధ్యాహ్నము వచ్చువేళకు** సోదరులు యాకోబు **కానుకను సిద్ధముచేసిరి** (43:11, 15) లేదా "ఏర్పరచిరి" (NJB). **అక్కడ తాము భోజనము చేయవలెనని వినిరి గనుక** మనుష్యులు ఈ విధంగా చేసిరి.

## సహోదరులు మరియు యోసేపు భోజనము పంచుకొనుట

## (43:26-34)

**[26]యోసేపు ఇంటికి వచ్చినప్పుడు వారు తమ చేతులలోనున్న కానుకను ఇంటిలోనికి తెచ్చి అతనికిచ్చి, అతనికి నేలను సాగిలపడిరి. [27]అప్పుడు-మీరు చెప్పిన ముసలివాడైన మీ తండ్రి క్షేమముగా ఉన్నాడా? అతడు ఇంక బ్రతికియున్నాడా? అని వారి క్షేమసమాచారము అడిగినందున వారు [28]నీ దాసుడైన మా తండ్రి ఇంక బ్రతికియున్నాడు క్షేమముగానున్నాడని వంగి సాగిలపడిరి. [29]అప్పుడతడు కన్నులెత్తి తన తల్లి కుమారుడును తన తమ్ముడైన బెన్యామీనును చూచి-మీరు నాతో చెప్పిన మీ తమ్ముడు ఇతడేనా? అని అడిగి–నా కుమారుడా, దేవుడు నిన్ను కరుణించును గాక అనెను. [30]అప్పుడు తన తమ్మునిమీద యోసేపునకు ప్రేమ పొర్లుకొని వచ్చెను గనుక అతడు త్వరపడి యేడ్చుటకు చోటు వెదకి లోపలి గదిలోనికి వెళ్లి అక్కడ ఏడ్చెను. [31]అప్పుడు అతడు ముఖము కడుగుకొని వెలుపలికి వచ్చి తన్నుతాను అణచుకొని, భోజనము వడ్డించుడని చెప్పెను. [32]అతనికిని వారికిని అతనితో భోజనము చేయుచున్న ఐగుప్తీయులకును వేరువేరుగా వడ్డించిరి. ఐగుప్తీయులు హెబ్రీయులతో కలిసి భోజనము చేయరు; అది ఐగుప్తీయులకు హేయము. [33]జ్యేష్ఠుడు మొదలుకొని కనిష్ఠుని వరకు వారు అతని యెదుట తమ తమ యీడు చొప్పున కూర్చుండిరి గనుక ఆ మనుష్యులు ఒకనివైపు ఒకడు చూచి ఆశ్చర్యపడిరి. [34]మరియు అతడు తనయెదుటనుండి వారికి వంతులెత్తి పంపెను. బెన్యామీను వంతు వారందరి వంతులకంటె అయిదంతలు గొప్పది. వారు విందు ఆరగించి అతనితో కలిసి సంతుష్టిగా త్రాగిరి.**

**వచనము 26.** ఐగుప్తుకు రాజ్యఉన్నతాధికారిగా, **యోసేపుకు** రాజధానిలో మరియు నైలు డెల్టా పరిసర ప్రాంతాల్లో బాధ్యతలు ఉన్నాయి. తన సోదరులు సమీపిస్తున్నప్పుడు చూచి అతడు వ్యాపారమునకు వెళ్లిపోయెను, కానీ తరువాత **ఇంటికి** తిరిగివచ్చెను. అప్పుడు వారు యాకోబు తమతో పంపిన **కానుకను ఇంటిలోనికి తెచ్చి** మరియు **అతనికి నేలను సాగిలపడి** గౌరవమును ప్రచురపరచిరి. ఇది 42:6ను మరల చెప్పడం మరియు యోసేపు కలలకు మరో నెరవేర్పు. అయితే, ఈ సంఘటనలో, యోసేపు రెండవ కలకు తగినట్లుగా (37:7, 9, 10) "పదకొండు నక్షత్రాలకు" సూచనగా పదకొండుమంది సోదరులు హాజరయ్యారు.

**వచనములు 27, 28.** అదనంగా, వారిని అడిగేవరకు మాట్లాడకుండా, సోదరులు తమ నిజమైన దౌత్యమర్యాదలను పాటించారు. **వారి క్షేమ సమాచారమును** (שָׁלוֹם, *shalom*, "సమాధానము") యోసేపు **అడిగెను.** తన సోదరులకు వేసిన నిజమైన ప్రశ్న ఏంటంటే "మీ మనసులలో మరియు హృదయాలలో సమాధానం (పూర్తి క్షేమము) ఉన్నదా?" అయితే, వారితో ఆగలేదు; యాకోబు గురించి కూడా అదే ప్రశ్న అడిగెను: **మీరు చెప్పిన ముసలివాడైన మీ తండ్రి క్షేమముగా** [*shalom*, 'సమస్తము సమాధానంతో'], **ఉన్నాడా?** ఈ సమయానికి యాకోబు ముసలివాడుగా ఉన్నాడని యాకోబు యెరిగి, **అతడు ఇంక బ్రతికియున్నాడా?** అని అడిగెను. **నీ దాసుడైన మా తండ్రి**" అని యాకోబును సూచిస్తూ సోదరులు ఐగుప్తు పాలకునికి సరిగా ఉత్తరమిచ్చిరి. అతడు **ఇంక బ్రతికియున్నాడు** మరియు **క్షేమముగా** [*shalom*] **నున్నాడని** చెప్పిరి. ఈ సమాచారం ముగించిన తరువాత, **మరల సాగిలపడిరి.**

**వచనము 29.** తన ముందు సాగిలపడిన తన సోదరుల వైపు యోసేపు స్పష్టంగా చూస్తున్నాడు; కానీ **కన్నులెత్తి చూడగా చాలా** సంవత్సరాలుగా చూడని ముఖమును **చూచెను.** అతడు **తన తల్లి** (రాహేలు) **కుమారుడును , తన తమ్ముడైన బెన్యామీను.** కొంత సమయం పాటు సంతోషం కలిగి యుండి, **మీరు నాతో చెప్పిన మీ తమ్ముడు ఇతడేనా?** అను ఈ ప్రశ్నతో తన సంజ్ఞానాత్మక మాటలను కొనసాగించెను. అయితే, అతను చాలా కదలించబడ్డాడు గనుక వారు స్పందించే సమయమును వారికి ఇవ్వలేదు. బదులుగా, **నా కుమారుడా దేవుడు నిన్ను కరుణించును గాక అనెను.**

ఈ అనుకొనని దీవెన ఇతర సోదరులకు ఆశ్చర్యం కలిగించి వారిని ఆశ్చర్యచకితులుగా చేసింది, "ఈ పాలకుడు అలాటిది ఏదీ కూడా ఎన్నడు మనకెందుకు చెప్పలేదు?" తన సోదరుని కంటే అతడు చాలా సంవత్సరాలు పెద్దవాడైనప్పటికీ, యోసేపు బెన్యామీనును "నా కుమారుడా" అని పిలిచింది వయస్సు తేడా వలన కాదు. బదులుగా, ఇది ఒక ఉన్నతమైన వ్యక్తి తన కంటే తక్కువవానిపై చూపిన విధేయతను ప్రతిబింబిస్తుంది. ఐగుప్తు ప్రభుత్వంలో ఉన్నత అధికారి పాత్ర పోషించి ఒక యువకుడైన హెబ్రీ వ్యక్తిని (*na'ar*; 43:8) సంబోధించుట యోసేపు యొక్క మారువేషంలో ఒక భాగం కావచ్చు.

**వచనము 30. ప్రేమ పొర్లుకొని వచ్చి** బెన్యామీను యెదుట తన భావోద్వేకమును ఆపుకొని, **యోసేపు త్వరపడి** తన గదిలోనుండి బయటకు వచ్చి **యేడ్చుటకు స్థలము వెదకెను.** సోదరులు చూడకుండా, తన్ను తాను నియంత్రించుకొను వరకు కనుగొనబడుట నుండి తప్పించుకొనుటకు వీలుగా **తన గదిలోనికి వెళ్లి అక్కడ ఏడ్చెను.** ఈ కథనము యోసేపును ఏడ్చేవాడిగా చూపిస్తుంది (42:24; 43:30; 45:2, 14, 15; 46:29; 50:1, 17). "యిర్మీయా 'విలాప ప్రవక్త'గా పిలువబడినప్పుడు, యోసేపు 'విలాప పితరుడు' అని కెన్నెత్ ఏ. మాథ్యూస్ చెప్పాడు."[10]

**వచనము 31. అప్పుడు అతడు ముఖము కడుగుకొని వెలుపలికి వచ్చి** భావోద్వేగాలను అణచుకొని **భోజనము వడ్డించుడని** చెప్పెను. కరువుతో బాధపడుతున్న సోదరులకు యోసేపు భోజనము ఏర్పాటు చేసెను-వారిలో తొమ్మిదిమంది చాలా కాలం క్రితం అతడు గోతిలో నుండి వారి కరుణ కొరకు ఏడ్చి విన్నవించుచుండగా భోజనమునకు కూర్చునెను (37:24, 25; 42:21).

**వచనము 32.** యోసేపు ఏర్పాటు చేసిన భోజనము వద్ద కూర్చునే పద్ధతి ఈ దిన పాఠకులకు వింతగా ఉంటుంది: సేవకులు ఆహారమును మరియు ద్రాక్షారసమును వారి యజమానునికి వేరుగా **వడ్డించారు** మరియు అతని సోదరులకు వేరుగా **వడ్డించారు** మరియు **అతనితో భోజనము చేయుచున్న ఐగుప్తీయులు వేరుగా వడ్డించుకొనిరి.** ప్రాచీన సమాజంలో సంస్కృతి మరియు సాంప్రదాయ హెచ్చుతగ్గులు పాటించేవారు. సాధారణ ఐగుప్తీయులు యోసేపులాంటి ఉన్నతాధికారులతో భుజించకూడదు మరియు **ఐగుప్తీయులందరు** పరదేశుల నుండి వేరుగా ఉండాలి. ఈ నిష్క్రమణలో, వారు **కలసి భోజనము చేయనివారైన హెబ్రీయులు** ఇమిడియున్నారు; భోజనపు బల్ల వద్ద భోజనము పంచిపెట్టడం వారికి **హేయము** (46:33, 34; నిర్గమ. 8:26). హేయముకు హెబ్రీ పదమైన (תּוֹעֵבָה, *tho'ebah*), "సహించకూడని" (NIV) "అసహ్యామైన" (ESV) అని కూడా చెప్పవచ్చు.

**వచనము 33.** ప్రభావిత ఐగుప్తీ అధికారియైన ఈ అధికారితో భోజనము చేయుటకు ఆహ్వానించినప్పుడు సోదరులు ఆశ్చర్యపడ్డారు, కాని **జ్యేష్ఠుడు మొదలుకొని కనిష్ఠుని వరకు వారు అతని యెదుట తమ తమ యీడు చొప్పున కూర్చోండుట** ద్వారా వారి ఆశ్చర్యమును కేవలం ఊహించవచ్చును (44:12 చూడండి). "మనల్ని అడుగకుండా మన యీడు చొప్పున అతను మనను ఎలా కూర్చోబెట్టాడో?" అని వారు ఆశ్చర్యపోవాలి. ఇది అనుకోకుండా జరిగింది కాదు, కానీ ఇది ఎలా నెరవేరిందో వారి వద్ద జవాబు లేదు. వారు చేయగలిగింది **ఒకని వైపు ఒకడు చూచి ఆశ్చర్యపడడం మాత్రమే.**

**వచనము 34.** సోదరులను నిజమైన క్రమంలో కూర్చోబెట్టి **అతడు తన యెదుటనుండి వారికి వంతులెత్తి**, యోసేపు అతిథులను అయోమయపరచెను; కానీ యోసేపు బెన్యామీనుకు **వారందరి వంతులకంటే అయిదంతలు గొప్పది**

ఇచ్చినప్పుడు వారు బహుశా అజ్ఞాతంలో యుండవచ్చు. అతడు బెన్యామీనుకు పక్షపాతం ఎందుకు చూపించాడో సోదరులు వారికి వారు అనుకొనియుండుటలో సందేహం లేదు (45:22; 1 సమూయేలు 1:4, 5). ఈ అనివార్య కార్యాల ద్వారా యోసేపు తన గురించి తన సోదరులతో తేటగా చెప్పకుండా కొన్ని గుర్తింపులు ఇస్తున్నట్లుగా కనిపిస్తుంది.

వారి అనుమానమును ప్రక్కన పెడితే, యోసేపుతో **కలిసి సంతుష్టిగా త్రాగిరి.** ప్రాచీన విందుల సాంప్రదాయ ప్రకారంగా, "వారు అతనితో కలిసి సంతృప్తిగా త్రాగిరి" (NJPSV). వారు త్రాగిన బలమైన పానీయము యొక్క కొలత వారిని "నిమ్మళంగా" (CEB) ఉంచింది. ఈ వాక్యములో שָׁכַר (*shakar*) అను హెబ్రీ పదమునకు "త్రాగడం" లేదా "మత్తులో ఉండడం"[11] అని అర్థం. అయితే, ఒకవేళ అక్షరార్థ అనువాదంను ఒప్పుకున్నప్పటికీ (TEV చూడండి), యోసేపు మరియు అతని సోదరుల పనులను రచయిత మెచ్చుకున్నాడని కాదు దీని అర్థం.[12] ఒకవేళ ఆ బలమైన పానీయమును త్రాగిన మత్తులో ఉండిపోతే, నేటి దేవుని ప్రజలకు ఇది ఉదాహరణగా ఉపయోగించకూడదు, జలప్రళయం తరువాత నోవహు యొక్క మద్యం మత్తును మనం అనుసరించకుండా ఉండునట్లే (9:21).

# అన్వయము

## దేవుని మార్గదర్శకం (అధ్యాయము 43)

దేవుడు తన చిత్తమును నెరవేర్చడానికి జీవితంలో జరిగే సంఘటనల ద్వారా ప్రజలను ఎలా నడిపించాడో యోసేపు కథ మనకు బోధిస్తుంది. విశేషంగా, అధ్యాయము 43 ఆయన మార్గదర్శంలోనికి ఒక మెళకువను తెలియజేస్తుంది.

*ప్రజలను అతని వైపు త్రిప్పుకొనుటకు జీవిత పరిస్థితుల ఒత్తిడిని దేవుడు ఉపయోగించుకుంటాడు.* కరువు వలన, ఆహారము కొనుటకు కొరకు ఐగుప్తుకు తిరిగివెళ్లమని యాకోబు తన కుమారులకు అనుమతినిచ్చెను. మొదటగా, రూబేను తన యిద్దరి కుమారుల జీవితమును బెన్యామీనుకు రక్షణగా అడ్డుపెట్టినప్పటికీ (42:37, 38) ఐగుప్తుకు తిరిగి వెళ్లేటప్పుడు బెన్యామీనును తన కుమారులతో పంపుటకు యాకోబు అనుమతించకపోయెను. చాలా కాలం క్రిందట యాకోబు రూబేనుపై నమ్మకమును కోల్పోయెను; మరియు యోసేపును మరియు షిమ్యోనును జీవితంలో ఎప్పటికీ కోల్పోయాను అనుకున్నాడు. అందుచేత, వానిని కూడ కోల్పోతాననే భయముతో, తన కుమారులు ఐగుప్తుకు తిరిగి వెళ్లేటప్పుడు వారితో కూడ బెన్యామీనును పంపుటకు ఇష్టపడక పోయెను. కుటుంబము ఈ కరువులో జీవించగలదన్న నమ్మకం భయంకరంగా కనిపించింది. కుటుంబంలోనున్న ఉద్రిక్తత యాకోబుకు మరియు తన పెద్ద కుమారులకు మధ్య ఎప్పుడూ భరించరానిదిగా ఉంది; కానీ ముఖ్యంగా ఇది బెన్యామీనుకు కష్టంగా

ఉండవచ్చు ఎందుకంటే అతని తండ్రి తన కుమారులందర్నీ అంటే అతని కుమారులను, అతని భార్యలను, అతని పిల్లలను (46:26 ప్రకారంగా "అరవై-ఆరు మంది") కోల్పోయినా అతనిని పక్షపాతంగా రక్షిస్తున్నాడు.

స్వార్థం బైబిల్ అంతటా ఖండించబడింది. మొదట ఇది సొంత అవసరాలతో, కోరికలతో మరియు అక్కరలతో సంబంధం కలిగియుంటుంది. ప్రపంచమంత తమ కోరికలు తీర్చడానికి ఉన్నదని స్వార్థపరులు పని చేస్తుంటారు మరియు వారికి కావలసినది దొరకనప్పుడు హానికరమైన విధంగా ప్రతిదాడి చేస్తారు. అలాటి విధ్వంసక ప్రవర్తనకు ఉదాహరణలు కయీనులో (4:1-15), జలప్రళయం ముందు దుష్టులలో (6:1-12), సొదొమ మనుష్యులలో (19:1-9), ఫిలిష్తీయుల స్త్రీలతో సంసోను యొక్క లైంగిక సంబంధంలో (న్యాయాధిపతులు 14:1–16:31), బత్షెబాతో దావీదు వ్యభిచారంలో (2 సమూయేలు 11:2–12:23), నాబోతు ద్రాక్షతోట కొరకు ఆహాబు కోరికలో (1 రాజులు 21:1-16), మరియు ధనము కొరకు యూదా కోరికలో (మత్తయి 26:14-16; యోహాను 12:3-8) కనిపిస్తాయి.

కనానులో గొప్ప క్షామము కొనసాగుతుండగా, యాకోబు మరియు అతని కుటుంబము ఐగుప్తు సరఫరా నుండి సేకరించిన ఆహారమును సేవించిరి. అందుచేత, పితరుడు బెన్యామీను తప్ప తన కుమారులను ఐగుప్తుకు వెళ్లి "కొంచెము ఆహారము . . . కొనమని" (43:1, 2) ఆజ్ఞాపించెను. ఈ క్లిష్ట పరిస్థితిలో తన తండ్రితో వాదించుటకు యూదా ముందుకు వచ్చెను. తన తమ్ముడు లేకుండా ఐగుప్తుకు తిరిగి వెళ్లడం నిరర్థకం అని ఐగుప్తు పాలకుడు ఒత్తి చెప్పిన ప్రకటనను అతడు యాకోబుకు జ్ఞాపకం చేసెను. బెన్యామీనును తీసుకువెళితేనే తప్ప, వారి ప్రయాణం ఫలించదు; వారు ఏ ధాన్యం లేకుండా మరియు షిమ్యోనును చెరలోనే ఉంచి వారు మలుపు తిరుగుతారు. దేవుడు, యోసేపు ద్వారా, పాశ్చాత్తాపం మరియు క్షమాపణ ఫలితంగా ఒక పునఃకలయికను తెస్తున్నాడు.

*దేవుడు హృదయాలను మార్చుటకు భారంను ఉపయోగించవచ్చు.* యూదా హృదయంలో ఉన్న భారం తన ప్రవర్తనలో మార్పుకు దారితీసింది. అతని కుటుంబ ప్రయోజనం కొరకు తను చర్య తీసుకోవడం అవసరమని అతనికి తెలుసు. ఆదికాండంలో ఈ సమయానికి ముందు, యూదా జీవితం మరియు ప్రవర్తన గురించి కొద్దిగా సిఫార్సు చేయాల్సి ఉంది; అతడు స్వీయ కేంద్రీకృతుడుగా, అసత్యవంతుడుగా మరియు అనైతికుడుగా చెప్పబడ్డాడు (38:1-26). అదనంగా, బానిస వ్యాపారులకు అతనిని విక్రయించేందుకు సోదరులను హెచ్చరించింది అతడే గనుక స్పష్టంగా యోసేపు కంటే అతడు ధనమును ప్రేమించాడు (37:26, 27). నాయకత్వమునకు అవసరమైన ఏ లక్షణాలు కూడ యాకోబు పిల్లల్లో లేనట్లుగా పాఠకులు ఊహించవచ్చు. వాస్తవంగా, యూదా ఐగుప్తు నుండి బెన్యామీనును సురక్షితంగా తిరిగి తెచ్చుటకు తన తండ్రికి తనను ఒక జామీనుగా అందించడానికి తక్కువగా కనిపించవచ్చు; కానీ అతడు చేసింది అదే (43:9). యాకోబు యొక్క నాలుగవ కుమారుని జీవితంలో దేవుని అదృశ్య (దైవాధీనమైన) హస్తము పని

చేయడం మొదలుపెట్టినట్లుగా కనిపిస్తుంది. వారు నివశించి "నాలుగు వందల సంవత్సరాలు" అభివృద్ధి చెందుటకు యాకోబును మరియు అతని కుటుంబమును ఐగుప్తుకు నడిపి, నిర్గమమునకు సరియైన సమయం వచ్చేవరకు వారిని అక్కడ ఉంచుట దేవుని యొక్క అంతిమ లక్ష్యం (15:13-16; నిర్గమకాండము 12:40 చూడండి).

మొదట, ఐగుప్తు పాలకుని కలిసేందుకు బెన్యామీనును తన సోదరులతో పంపుటకు యాకోబు సమ్మతించాలి. ఈ సమయంలో, దేవుడు ఇతర హృదయాలలో పనిచేస్తాడు. బెన్యామీను కొరకు యూదా హృదయంలో ఒక గొప్ప భారం ఉన్నదన్న విషయమును యాకోబు గ్రహించినప్పుడు సరియైన దశలో ఒక ప్రధాన అడుగు చోటుచేసుకుంది. అతనికి పూర్తి కారణం తెలీదు, కానీ తన తమ్మునిపై యూదా యొక్క ఆందోళన నిజమనుకుని ఒప్పుకున్నాడు మరియు అది నిజమే. యోసేపును బానిసగా అమ్మివేయడానికి ప్రోత్సహించినందుకే నేరముగల మనసాక్షి కలగడం కాదుగానీ, యోసేపును కోల్పోవుటలో అతని తండ్రి కలిగిన దుఃఖమును మరియు విరిగిన మనుస్సును అతడు జ్ఞాపకం చేసుకొనెను. అందుచేత, బెన్యామీనుకు ఒకవేళ ఏదైనా జరిగితే యూదా బాధ్యత భరించేందుకు అంగీకరించాడు. స్పష్టంగా, తన యిద్దరు కుమారులను కోల్పోవుటలో తన తండ్రి విరిగిన హృదయంతో చస్తున్నాడన్న ఆలోచనను అతడు భరించలేకపోయాడు.

ఐగుప్తుకు ధాన్యమును కొనుటకు ఐగుప్తు పాలకుని యొక్క ఆజ్ఞ నిమిత్తమై బెన్యామీనును తన సోదరులతో పంపుటకు యాకోబు ఇష్టంలేకుండా ఒప్పుకున్నప్పటికీ తన కుమారులకు ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందాడు. అందుచేత, చాలా సంవత్సరాల క్రితం ఇస్సాకు గృహమును విడిచి హారానుకు వెళ్లుదునని ప్రయాణమైనప్పుడు తన తండ్రి ఇచ్చినటువంటి దీవెనలను పోలియున్న విధంగా యాకోబు బెన్యామీనును మరియు అతని సోదరులను దేవుని పేరిట దీవించెను (28:3, 4). "ఆ మనుష్యుడు మీ యితర సహోదరుని బెన్యామీనును మీ కప్పగించునట్లు సర్వశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించును గాక" అని యాకోబు చెప్పెను. అప్పుడు "నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడ నగుదునని వారితో చెప్పెను" (43:14).

తెలియని భవిష్యత్తు గూర్చి చింతపడడం కొన్నిసార్లు ఒక వ్యక్తి యొక్క మంచితనమును బయటకు తెస్తుందని యాకోబు ప్రార్థన వివరిస్తుంది. తన పిల్లలను రక్షించడం దేవుని చిత్తం కాదేమోనని యాకోబు గ్రహించాడు-ఒకవేళ అలా అయితే, అతడు అంగీకరించవలసిందే. అపనమ్మకం చూపించడానికి బదులు, అతడు నిజానికి "విశ్వాస ద్వారమును . . . మూసివేసెను" (గలతీయులకు 3:23). విశ్వాసం విజయం గురించి హామీ ఇవ్వదు, కానీ నశించిపోకుండా కుటుంబమును రక్షించుటకు అతనికి వేరే మార్గం లేదు.

తన ఆహ్వానం లేకుండా ఆమె రాజు వద్దకు వెళితే వెంటనే తన జీవితం

ప్రమాదంలో ఉంటుందన్న విషయం తప్ప రాణియైన ఎస్తేరుకు కూడ అటువంటి అనుమానమే వచ్చింది (ఎస్తేరు 4:11). పారసీక సామ్రాజ్యంలోనున్న యూదులను దుష్టుడైన హామాను నిర్మూలము చేస్తానని బెదిరించినప్పుడు (ఎస్తేరు 3:12, 13), ఆమె తెగించి "నేను నశించిన, నశించెదను" అని చెప్పెను (ఎస్తేరు 4:16). ఆమె ప్రకటన యాకోబు ప్రకటించినదానిని పోలియుంది "నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడ నగుదును." వారి హృదయాలకు భారం కలిగించిన సంఘటనలను గూర్చి అనుకూలమైన ఫలితాలు వస్తాయని ఎవరికీ కూడా హామీ ఇవ్వలేము; కానీ దేవుడు అబ్రాహాముతో మరియు తన తరములవారితో చేసిన దయగల మరియు కనికరము గల వాగ్దానములను ఆధారం చేసికొని యిద్దరూ కూడ విశ్వాసంతో కార్యాలు చేసారు (12:3; 17:7, 19; 22:18; 26:4; 28:14; ఎస్తేరు 4:14; 8:10, 11, 17; 9:1-10). ఈ రెండు సంఘటనలలో దేవుడు వారి వారి హృదయ వాంఛలను నెరవేర్చాడు మరియు, తమను తమ ప్రజలను విషాద మరణముల నుండి రక్షించుటకు ఆయన తన దైవాకృత కార్యములను చేసాడు.

తనకు నమ్మకంగా ఉన్న ప్రజలకు యొక్క అభ్యర్థనలను దేవుడు ఎప్పుడూ ఖచ్చితముగా మంజూరు చేయడు; కొన్నిసార్లు వ్యక్తిగత కోరికలకు విరుద్ధంగా భారీ ప్రణాళికలు ఉంటాయి. దీనికి ఉన్నతమైన ఉదాహరణ గెత్సేమనే తోటలో యేసు దుఃఖించి ఈ శ్రమల గిన్నెను త్రాగకకుండా తొలగించు అని చేసిన ప్రార్థనలో కనిపిస్తుంది (సిలువలో మరణము). "నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక" అని చెప్పుటతో తన ప్రార్థనను ముగించెను (లూకా 22:42). పూర్తి మనిషిగా, యేసు సిలువపై మరణం అతని గమ్యమని చెప్పాడు; కానీ పూర్తిగా దైవత్వం గలవాడు గనుక అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమును ఇవ్వవలెనని గ్రహించాడు (యెషయా 53:11, 12; మార్కు 10:45).

హెబ్రీ రచయిత, గెత్సేమనే తోటలో గల ఆత్మ యొక్క చీకటి రాత్రిని సూచిస్తూ ఇలా చెప్పెను, యేసు "మహా రోదనముతోను కన్నీళ్లతోను "తన్ను మరణమునుండి రక్షింపగలవానికి" ప్రార్థనలను యాచనలను సమర్పించెను" (హెబ్రీయులకు 5:7). అయితే, దేవుని చిత్తానికి ప్రభువు లోబడడం గ్రుడ్డి విధిని ఆమోదించడం కాదు. యాకోబు నిర్ణయం కూడ. యాకోబు విశ్వాసం యేసు విశ్వాసం కంటే గొప్పది కానప్పటికీ, అది తృణీకరించరాదు. బెన్యామీనును ఐగుప్తుకు పంపుటకు యాకోబు భయపడెను, కానీ కుటుంబం జీవించుటకు గల ఒకేఒక్క నిరీక్షణ తన సోదరులతో చిన్న కుమ్మరుడ్ని పంపడమే గనుక ఒప్పుకున్నాడు. యాకోబు ప్రార్థన తెలియని భవిష్యత్తు గూర్చిన ఆందోళన కొన్నిసార్లు వ్యక్తి యొక్క మంచితనమును బయటకు తెస్తుందని తెలియజేస్తుంది. యాకోబు తన సొంత మోసకార్యాల ద్వారా ఆ రోజును అధిగమించే మోసగాడు కాదు మరియు కుట్రగాడు కాదు; తన కుటుంబం యొక్క దురావస్థ స్థితిలో ఇప్పుడు అతడు నిస్సహాయంగా తనను తన కుటుంబమును దేవుని దయాదాక్షిణ్యాలకు అప్పగించాడు. తరుచూ, క్లిష్ట పరిస్థితుల్లో దేవుని పిల్లలు

చేయవలసింది ఇదే.

*ప్రజలను మారుమనస్సులోనికి నడిపించుటకు దేవుడు వారి హృదయాలను గుచ్చుతాడు.* ఐగుప్తులోనున్న సోదరుల హృదయాలలో తన సేవకుడు పనిచేయుటకు అతడు యోసేపు యొక్క మర్మమైన ఆతిథ్యమును ఉపయోగించెను. చివరకు యాకోబు తన కుమారులను, బెన్యామీనుతో సహా ఐగుప్తుకు పంపడానికి నిర్ణయించుకున్నప్పుడు, ఐగుప్తు రాజునకు వారు కొన్ని కానుకలను తీసుకువెళ్లిరి. మరింత ముఖ్యంగా, వారు నిజాయితీ పరులుగా రుజువు చేసుకోవడానికి, వారి గోనెలలో కనుగొన్న రూకలను తిరిగి ఇచ్చుటకు పూనుకొనిరి. వారు రూకలను చూచి కలవరపడిరి. వారు దొంగతనము అను నేరమునకు అమాయకులు అయినప్పటికీ, వారు నేరస్తుల వలె పరిగణింపబడతారని భయపడిరి.

సోదరులు ఐగుప్తుకు వచ్చినప్పుడు, వారి సమూహములో యోసేపు బెన్యామీనును చూచెను; అందుచేత, మనుష్యులను దయతో చూచి అందరు కలసి భోజనము చేయుటకు వారిని యింటికి ఆహ్వానించమని సేవకునికి హెచ్చరించెను (43:16). ఇది సోదరులకున్న భయమును పోగొట్టలేదు. ఎందుకంటె, వారిని పట్టుకొనడానికి ఇది ఒక వల అనుకున్నారు. వారు ఆ నేరం కొరకు దొంగలుగా పరిగణింపబడడం, చెరపట్టబడడం, మరియు శిక్ష విధించబడడం లేదా చంపబడటం ఖాయం అనుకున్నారు (43:18).

వారు దొంగతనం చేసిన ముద్దాయిలు కాదని యెరిగి వారి నిర్దోషత్వమును నిరూపించుటకు రూకలను తిరిగి తెచ్చినప్పుడు, సోదరులు ఎందుకు భయపడ్డారు? వారు మరో ద్రోహ కార్యమును బట్టి నేరస్తులుగా ఉండడం గమనించారనే సమాధానం ఉన్నట్టుగా తెలుస్తుంది: బానిసత్వంలోకి అమ్మివేయడం ద్వారా తమ సోదరుడైన యోసేపు యొక్క స్వేచ్ఛను దోచుకున్నారు. యోసేపుకు అలాటి భయంకరమైన కార్యం చేయుట వలన దానిలో ఒక వంచక కారణం ఉందని అనుకొని సోదరులకు ఒక కృపాకార్యం కూడా అనుమానంగా మరియు అపనమ్మకంగా కనిపించింది. అపరాధం యొక్క భారం భరించడం సులభం కాదు, మరియు దీనికి ప్రజల ఆనందమును దోచుకునే మార్గం ఉంది.

వాస్తవంగా, వారికి ఒకప్పుడు యోసేపుపైనున్న అసూయ మరియు చెడు ఆలోచనలు ఇప్పుడు బెన్యామీనుపై ఉన్నవో లేవో కనుగొనుటకుగాను తన సోదరులను సుఖవంతముగా ఉంచుటకు కృపాక్రియగా యోసేపు ఈ భోజనమును సిద్ధపరచినట్లు అనిపిస్తుంది. యోసేపు మనసులో ఉన్నది సోదరులకు తెలియదు; వారి అమాయకత్వం గురించి యోసేపు సేవకుని ఒప్పించేందుకు ప్రయత్నించారు. ఒకవేళ అతనిని వారు ఒప్పిస్తే అతడు ఐగుప్తు పాలకుడి యెదుట తమ సమస్య గురించి మాట్లాడి వారు భయపడిన శిక్షకు పాత్రులు కాకుండా దయను వారిపై చూపించుటకు ఒప్పించమని చెప్పినట్లుగా కనిపిస్తుంది (43:20-22).

సంపన్నుడైన మరియు శక్తివంతుడైన ఐగుప్తీయుడి ఇంట్లోకి ఆహ్వానింపబడి

ఆయనతో భోజనము చేయుట సోదరులకు భయం కలిగించి ఆశ్చర్యపరచితే, సేవకుడు వారి ఊహించని అదృష్టం గురించి దానికి వేదాంత అనువాదం ఇచ్చినప్పుడు రెండవ ఆశ్చర్యం కలిగింది: "మీకు క్షేమమగును గాక భయపడకుడి. మీ పితరుల దేవుడైన మీ దేవుడు మీకు మీ గోనెలలో ధనమిచ్చెను; మీ రూకలు నాకు ముట్టినవని చెప్పెను" (43:23). ఈ సేవకుడికి వారి దేవుడి గురించి మరియు వారి పితరుల దేవుడు గురించి ఎలా తెలుసో సోదరులు ఆశ్చర్యపడి యుండవచ్చును. తరువాత, ధనము దేవుని బహుమానం అని అతడు ఎలా చెప్పగలడు? సంఘటనను గూర్చి సోదరులు అనువదించిన దానికి ఇది వ్యతిరేకంగా ఉన్నది: వారి గోనెలలో నున్న రూకలు వారి పాపములకు దేవుని యొక్క శిక్ష అని వారనుకున్నారు (42:28).

ఒకదాని తరువాత మరొకటి, అయోమయ సంఘటనలు కొనసాగినవి. తన సోదరులతో కలవడానికి షిమ్యోనును చేరలో నుండి బయటకు తేబడ్డాడు, మరియు వారందరు ప్రఖ్యాతి అతిథులు వలె పరిగణించబడ్డారు (43:24). యోసేపు వచ్చినప్పుడు, వారిని అతడు దయగా చేర్చుకున్నాడు మరియు వారి యొక్క క్షేమము మరియు తమ తండ్రి యొక్క క్షేమము గురించి అడిగాడు. అతడు వారి తమ్ముడ్ని దీవించి లోనికి వెళ్లిపోయెను (43:27-30). ఈ సమయానికి, యోసేపు తన భావోద్వేగాలను అరుదుగా నియంత్రించుకున్నాడు; కానీ తాను నమ్మదగిన విధంగా తన సోదరులు మారిన మనుష్యులని నమ్మలేకపోయాడు.

అతను తన ప్రశాంతత తిరిగిపొందినప్పుడు, యోసేపు ముఖము కడుగుకొని భోజనము కొరకు తన సోదరులతో చేరెను (43:31). ఆ వింతైన విందు వారికి తదుపరి పరీక్షలకు సందర్భాన్ని ఏర్పాటు చేస్తుంది. సామాజిక మరియు ఆచారసంబంధమైన కార్యలకు యోసేపు మరియు ఐగుప్తీయులకు వడ్డించడం మాత్రమే కాకుండా, సోదరులు తమ యీడు చొప్పున కూర్చుండిరి (43:32, 33). ఇది ఒక భరించలేని యాదృచ్ఛికంగా లేదా దైవం కలుగజేసుకున్న ప్రదర్శనల వలె కనిపిస్తుంది.

ఈ పరీక్షలో, పక్షపాతమునకు తన సోదరులు ఎలా స్పందిస్తున్నారో యోసేపు చూడాలనుకున్నాడు. తన సొంత బల్లపై తన సోదరులు తీసుకున్నదానికంటే బెన్యామీనుకు అయిదంతలు ఇచ్చుట ద్వారా, తన తండ్రికి ప్రియమైన భార్యయైన రాహేలు చివరి కుమారుని పట్ల సోదరులు ఆగ్రహ ఆవేశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని యోసేపు అనుకున్నాడు. అలాటి ఆగ్రహావేశం కనుగొనబడలేదు గనుక వారందరూ విందును ఆరగించి, స్వేచ్ఛగా త్రాగి ఆనందించారు (43:34).

వారి భాగంగా పాశ్చాత్తాపం ("దైవచిత్తానుసారమైన"; 2 కొరింథీయులకు 7:9-11) సాక్ష్యం కొరకు యోసేపు ఇంకనూ ఎదురుచూస్తున్నాడు. అతనిని బానిసగా అమ్మివేయుటకు యోసేపు తమను క్షమించాలని సోదరులు అడగాల్సిన అవసరం ఉంది; మరియు తమ తండ్రిని మోసం చేయడం వలన వారు క్షమాపణ అడగవలసిన అవసరం ఉంది. సంవత్సరాలుగా, ఉబ్బిన అహంభావాలు, అసూయ,

కలహాలు, అబద్ధాలు, క్రూరమైన మాటలు మరియు కార్యాల వలన ఈ కుటుంబం గాయపడిన హృదయాలతో బాధపడుతుంది. వారు సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, మరియు దుష్టత్వంను విసర్జించి దయను, కరుణాహృదయమును, ఒకరినొకరు క్షమించుటను నేర్చుకోవాలి (ఎఫెసీయులకు 4:31, 32 చూడండి).

## *సమాధానము* (43:23, 27)

యోసేపు కథలో హెబ్రీ పదమైన שָׁלוֹם (*shalom*) అనేక విధాలుగా వాడబడింది. అధ్యాయము 37లో, సోదరులు యోసేపుకు "సమాధానము" ("స్నేహపూరితంగా") అని పలుకలేదు. ఎందుకంటె, ఇతర కుమారుల కంటే యాకోబుకు ఇష్టుడు కనుక (37:4). తరువాత, యాకోబు యోసేపును తన సోదరుల యొక్క *క్షేమమును* ("సంక్షేమం") గూర్చి తెలుసుకొని రమ్మని షెకెమునకు పంపెను (37:14). 43:23 లో, యోసేపు సేవకుడు *క్షేమముతో* (శాంతంతో) సోదరులకు తన వ్యాఖ్యాలను ప్రారంభించెను మరియు "భయపడకుడి" అని వారిని హెచ్చరించెను. యోసేపు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, తన సోదరులు యాకోబు పంపిన కానుకను అతని కిచ్చెను మరియు అతడు వారి యొక్క *క్షేమమును* ("సంక్షేమం") గూర్చి మరియు వారి తండ్రిని గూర్చి అడిగెను (43:27).

---

సూచనలు

[1]Claus Westermann, "כבד," in *Theological Lexicon of the Old Testament*, trans. Mark E. Biddle, ed. Ernst Jenni and Claus Westermann (Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 2:592. [2]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 416. [3]ఈ పదము సహజంగా "పిల్లవాడిని" లేదా "యువకుని" సూచిస్తుంది. అయితే, ఇది శిశువు (నిర్గమకాండము 2:6) నుండి యుక్తవయస్సు (2 సమూయేలు 14:21; 18:5) గల వయస్సుల విస్తృతమును సూచిస్తుంది. (Milton C. Fisher, "נַעַר," in *TWOT*, 2:585–86.) [4]యోసేపు *na'ar* అని తన పదిహేడేండ్ల వయస్సులోనే పిలువబడలేదుగానీ (37:2), ముప్పై యేండ్ల వయస్సు గలవాడైప్పుడు కూడా పిలువబడెను (41:12, 46). ఈ పదము అతను ఇంకనూ యువకునిగా పరిగణింపబడుటను సూచిస్తుంది. [5]యోసేపు తనను తన సోదరులకు కనుపరచుకునే సమయానికి ఏడు యేండ్లు సమృద్ధి మరియు రెండేండ్లు క్షామ కాలం గడచిపోయాయి (45:6), అంటే అతడు అప్పుడు ముప్పై తొమ్మిది యేండ్ల వాడు. [6]"జామీను ఉంటుంది"కి హెబ్రీ క్రియ పదము (עָרַב, *'arab*) 38:17, 18 లో నామవాచక అనువాదమైన "ప్రతిజ్ఞ" (עֵרָבוֹן, *'erabon*) జ్ఞప్తికి తెస్తుంది. వాక్యములో, యూదా తన ముద్రను, దారమును, మరియు చేతి కర్రను తామారుకు తరువాత మేకపిల్లను చెల్లిస్తానని చెప్పి ఒక ప్రతిజ్ఞగా ఇచ్చెను. [7]"నేను నశించిన నశించెదను" (ఎస్తేరు 4:16) అను ఎస్తేరు ప్రకటనకు ఇదే శబర్థం ఉంది. ఎస్తేరు సందర్భంలో, తన సొంత జీవితమే కష్టంలో ఉన్నది; ఇక్కడ తన కుమారుల జీవితాలు ప్రమాదంలో నున్నవని యాకోబు తలంచాడు. [8]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of*

*the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 835. [9]హెబ్రీ వాక్యము అక్షరార్థంగా "నీకు సమాధానము [שָׁלוֹם, *shalom*]" అని చెప్తుంది. [10]Kenneth A. Mathews, *Genesis 11:27—50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 791.

[11]Brown, Driver, and Briggs, 1016. [12]Willis, 419.